ఆ రోజులు కొండంత మంచివీ, మా చిరిగిపోయిన ఉన్ని రగ్గంత పాతవీని. నిత్యజలగా నీరు ప్రవహిస్తున్న వేగావతి ఏటి నానుకుని ఉంది కొట్టక్కి, మా అమ్మమ్మ గారి ఊరు. ఊరు మొదట్లో, పాడుపట్టి నల్లనల్లగా పచ్చపచ్చగా ఉన్న పాడుబడిన గోడల్లో ఉంది, ఒక చిన్న ఎలిమెంటరీ స్కూలు. స్కూలు పక్కగా గతుకలతో నిండిన రోడ్డుమీద కొంచెం దూరం నడుస్తే వస్తుంది వర్తులవారి వీధి. అందులో మూడో ఇల్లు మా అమ్మమ్మగారిది.

మూడో ఇల్లయిన మా అమ్మమ్మ గారి గృహాంగణంలో, చెక్కసున్నం చేసిన గుండ్రపడిగట్టుంటూ ఉండేది. ఆ గట్టు మధ్యని క్రొత్తగా నాటిన లేత మర్రి మొలక దానికి చుట్టూ సుందరంగా పాదుకట్టి ఆవులు మేకలు భక్షించకుండా ముళ్లకంపలు అడ్డుపెట్టేరు.

మా అమ్మమ్మ-అప్పటికే అరవై ఏళ్ళు ముసలిది, చాదస్తపు మనిషీను-రోజూ తెల్లవారకుండా ఏట్లో స్నానం చేసుకుని తన జారీ నిండా చల్లని నిర్మలమైన ప్రవాహజలాన్ని నింపుకొని, తన ఇంటి ప్రాంగణంలో ఉన్న మర్రిమొలక మొదట్లో పోసి, వ్యాసనారాయణుల స్మరణచేసుకుని మరీ ఇంట్లో అడుగు పెడుతుంది.

ఆవిడకు వృద్ధాప్యం వచ్చినా తీరని కోరిక ఒక్కటే ఉండిపోయింది. వాంఛితం జనించనే కూడదు. జనించిన తరువాత, అది తీరే విధానాలు ఆలోచించడం, అందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించుకోవటం, ఇవి సాధారణంగా జరిగేవి. మా అమ్మమ్మ కూడ, అంతే! ఆమె లోకాతీతురాలు కాదు! అయితే, ఆమెయొక్క ఆ తీరని కోరిక ఏమిటి? అన్న ప్రశ్న అందరినీ కలవరపర్చేది. మామూలుగా, కొడుకుతో మాట్లాడినప్పుడు కూడా, "తీరని కోరిక" అని సూచించేది కాని, ఏమిటో బయటపెట్టేది కాదు.

మా పెద్దమామ చాల నిరాడంబరమైన మనిషి. కాని కోపదారి. భూవసతి, వసతి గృహం, గృహలక్ష్మి, లక్ష్మీసౌభాగ్యం, ఇన్నీ అమరి ఉన్నా, మా పెద్దమామ నిరాడంబర జీవనం, కొంతమందికి ఈర్ష్య జనింపచేసేది; కొంతమందికి, సదభిప్రాయం కలింపచేసేది. పొలం పనులు లేని తీరిక సమయాల్లో, ఊళ్లో పిల్లలకి, ఉదారంగా, అమరం, వ్యాకరణం, అవీ బోధించేవాడు. సాయంత్రాల్లో పురాణపఠనం గూడ, రామమందిరం అరుగులమీదను గావించేవాడు. ఇటువంటి దినచర్యగల మా పెద్దమామ, భక్తిపూరితరైన మా అమ్మమ్మకి తగిన సంతానం అని కూడ, మా దూరపు బంధువులు, సహృదయులు, అనుకునేవారు.

అదే కారణం అయింది అమ్మమ్మకి కల్గిన తీరనికోరిక ఏమిటో తెలుసుకోకుండా ఉండేటందుకు. మా పెద్దమామ అనుకొనేవాడు, ఆవిడే చెప్తుంది అని. మా అమ్మమ్మ కూడ, తరిచి అడిగితేనేగాని చెప్పకూడదని నాన్చేసేది. ఆమె స్వభావమే అంత.

ఒక రోజున; వీధి గుమ్మంలో కూర్చుని, ఎడం చేత్తో పిలక సరుకుంటూ, కుడిచేత్తో పంచాంగం చూస్తూ ఏవో లెక్కలు కడుతున్నాడు మా పెద్దమామ. అప్పుడే, మా అమ్మమ్మ స్నానం చేసుకుని, మర్రిమొక్కకు నీళ్లుపోసి, గుమ్మం ఎక్కుతూంది. బాలభానుని కిరణాలు అప్పుడే పరివ్యాప్తమౌతున్నాయి. నా అలవాటు ప్రకారం నేనింకా పక్కమీంచి లేవలేదు తెలివొచ్చినా. వస్తూనే అడిగింది మా అమ్మమ్మ.

"ఒరే బాబుగా! రామ్మూర్తిగారికుటుంబం తీర్థయాత్రలు చెయ్యడానికి వెళ్లేరుట కదూ! ఆ మాట నాతో చెప్పనేలేదేం!" అని.

"వాళ్లు చెప్పలేదనా? నేను చెప్పలేదనా అడుగుతున్నావు?" అన్నాడు మా పెద్దమామ.

"వాళ్లు చెప్పలేదని, వాళ్ళననుకుంటే ఏం ప్రయోజనం, నువ్వే నాకు తెలియచెయ్యవప్పుడూ." కొంచెం విసుక్కుంది మా అమ్మమ్మ. మరే సమాధానం చెప్పడానికి అవకాశం లేక, మా పెద్దమామ, నున్నగా ఉన్న తన బుర్ర రాసుకున్నాడు అరచేత్తో.

"రామ్మూర్తి అదృష్టవంతుడు. ఇంతకీ ఎవరికెంత రాసిపెట్టి ఉందో నుదుటని. అరవై ఏళ్లు పైబడ్డాయి నాకు. ఇక్కడికి ముప్ఫై కోసుల్లదూరంలో ఉన్న శ్రీకూర్మం వెళ్లి స్వామి దర్శనం చేసుకోవటం అవలేదు. ఇదంతా నా కర్మ కాకపోతే, ఏమనుకోను, జీవితంలో ఇది, తీరని కోరికగానే ఉండిపోతుంది కాబోలు" అని ఇంకా వాపోయింది మా అమ్మమ్మ.

మా పెద్దమామ కిన్నాళ్ళకి తెలిసింది తన తల్లి తీరని కోరిక ఏమిటో.

"ఇంతే కదటమ్మా! యాత్రలు చేయాలని, దేవుళ్ళని సేవించాలనేనా నీ కోరిక. మనం కూడా ఒచ్చే ఏడు బయల్దేరుదాం" అన్నాడు.

"ఈ ఏడు ఏట్లో కలిసింది. ఒచ్చే ఏటికి.." అని పూర్తి చేయకుండానే నట్టింట్లోకి వెళ్లిపోయింది.

"అది కాదమ్మా! నేనన్నది. ఆర్థికంగా మన పరిస్థితి చూడు. రెండు సంవత్సరాలాయి పంటపోయిందా. నిన్న కాక మొన్నటివరకూ చెల్లాయి పురిటికి చేసుకున్న అప్పు తీరుస్తూనే ఉన్నామా! ఈ సంవత్సరం కదా మన పనులు మనమే స్వయంగా చేసుకోవటాన్ని, మన కాళ్లమీద మనం నిలబడగలిగేము. నాకు మాత్రం ఉండదూ, నీ వార్థక్యంలో, నీ తీరని కోరికను చెల్లించాలని" అన్నాడు మా పెద్ద మామ.

ప్రక్కనే పొంచివింటోంది మా పెద్దత్త.

"ఏమిటండోయ్! తీరని కోరికలూ, చెల్లించుకోవడాలూ" అంటూ ఎత్తిపొడుస్తూ కుడిచేతులో చీపురుల , చంకలో చంటిపిల్లాడిని వేసుకుని, అత్తగార్కి ఎదురుగా వెళ్లింది.

"ఎందుకే అలా గింజుకుపోతావు" అంటూ మా అమ్మమ్మ, ఆ విషయాన్ని అక్కడికి ఆపుచేసి, వంటింటివేపు దారి తీసింది. మా పెద్దత్త కూడ ఆమెను వెంబడించింది.

కోడలు వీథిలోనే ఉందనుకుని మా అమ్మమ్మ ఏదో గొణిగినట్లున్నాది. వెంటనే మా పెద్దత్త అందుకుంది. "ఏమిటత్తా! ఆ గొణుగుడు. తిట్టేది స్పష్టంగా, నాకు వినపడేటట్టు తిట్టేయండి. తప్పేం లేదుగా" అంటూ. పోనీ ఆమె ఊరుకోకూడదూ! ముసిలావిడ ఏదో అనుకుంటున్నాదని.

"అఁ! అంటున్నాను. అంటాను. ఈ ఇంట్లో నువ్వు పడ్డ దగ్గరనుండి, వెధవ వెట్టిచాకిరీ తప్ప, పుణ్యం పురుషార్థం అడుగంటేయని అంటున్నాను." మా అమ్మమ్మకి చాల కోపం వచ్చింది. 'కోడలువచ్చిన నాటినుండి' అని స్పష్టంగా చెప్పెయ్యడంతో, మా పెద్దత్తకి కూడ హృదయం మండిపోయింది. కానీ, ఎవరూ బయటికి రానివ్వలేదు. గుంభనగా వాళ్ళ కోపాలని, అణచిపెట్టుకున్నారు. మా అమ్మమ్మ కోపం నిలవదు. కాని, మా పెద్దత్త పట్టుదల మనిషి.

ఆ అత్తాకోడళ్లకి ఒక నిముషం పడదు. ఒకరు, ఒకటంటే రెండనేవారు, వినూత్నమైన అర్థాలు తీసి, రభస పెంచుకుంటారు. మా పెద్దమామకు ఇవన్నీ తెలియవని కాదు. కాని, కల్పించుకోడు, ఆ గృహచ్ఛిద్రాల లోకి. ఏమంటే తనకి బాగా గురి మా అమ్మమ్మది తాత్కాలిక కోపం అని రగడలు ఏమొచ్చినా, వాటంతట అవే, సమసిపోతాయని. నా మనస్సుకి మాత్రం, తీర్థయాత్రల ఊసే ఇంత రాద్ధాంతం తెచ్చిందే, అసలు ప్రయాణాల వేళకి చిన్న అంతర్యుద్ధం తయారవుతుందా అనిపించింది.

రామ్మూర్తి గారి కుటుంబం యాత్రలకై

బయలు వెడలడంతో, మా అమ్మమ్మ కూడా మనసులో నిశ్చయించుకుంది, తానూ కొద్ది రోజుల్లో యాత్రలు సేవించటానికి వెళ్ళాలని. ఏమంటే, తనకు వృద్ధాప్యం. ఈ ఏడు వృథా చేస్తే, వచ్చే ఏటికి తాను జీవించి ఉండా వచ్చును, లేకపోనూ వచ్చును. తన అంతరాత్మ ఎక్కువ ప్రోత్సాహాన్నిచ్చింది, ఈ ఏడే తనకు అన్ని విధాలా అనుకూలమైనదని, లేకుంటే, ఇంక కోడలు కానివ్వకుండా చేస్తుందని. పరిస్థితుల ఒత్తిడివల్లనైతేనేమి, ఆమె స్వభావంవల్లనైతేనేమి, మా అమ్మమ్మ, ఏ విషయం తలపెట్టినా, ముందుగా చెయ్యవలసిన సంరంభం అంతా పూర్తి చేసుకుని, చెప్పడమే ఒక్క తరువాయిగా ఉంచాలనుకుంటుంది. రోజూ జరుగుతూన్న కీచులాటలుకూడ, ఇటువంటి మనస్తత్వాన్ని పెంపొందించుకోవడానికి కొంత దోహదంచేశాయి. ఈ తత్వం మా పెద్దత్త గ్రహించుకోక పోలేదు. "మీ గుంభన నా సంసారపు గుండెలమీద కుంపటే" అని సమయం వచ్చినప్పుడల్లా అంటిస్తూనే ఉండేది. మా అమ్మమ్మ మాత్రం, తాను తీర్థయాత్రలకై ప్రయాణం చేసేరోజువరకూ తనకోరిక ఎవ్వరికీ తెలియనివ్వకూడదని నిశ్చయించుకుంది. ముఖ్యంగా తన కోడలికి ఆచూకీకూడ అందివ్వకూడదని. అంతా సిద్ధమైనతర్వాత ప్రయాణం మానుకోమని ఎవ్వరూ అనరుకదా చూస్తూ చూస్తూ.

తదారభ్య.

ఆవిడ ఒక్కొక్క విషయం జాగ్రత్తగా ఆలోచించుకోసాగేది. తన వస్తువులు బట్టలు పెట్టుకోనేటందుకు ఒక చిన్న పెట్టె, కర్రదైనా పర్వాలేదు. పాపం! ఆవిడకున్న వస్తువు లేమిటి కొంబట్ట! ఐదో ఆరో నీరుకావి పంచలు, ఒక నాలుగు గావంచాలు, చిన్న జారీ, రుద్రాక్షమాల, చినిగిపోయి, పాతబడిపోయిన భగవద్గీత పుస్తకం. ఇంతే! తన వార్ధక్యదశలో కూడా, లంపటాలలా, అన్ని విషయాలూ, బాధ్యతలూ తన నెత్తిమీద రుద్దుకుని కౌపీనం పడితే, చనిపోయే ముందు, ప్రాణం సుఖంగా పోదనీ, వాళ్ళ లింగన్న తాత మరణవేదన స్మరించుకుంటే తనకు శరీరంలోనుండి ఒకవిధమైన ఆవేదన, ఆందోళన, భయోత్పాతం కలుగుతాయనీ పదేపదే చెప్పేది. బాధ్యతలన్నీ ఒదులుకోవడం ఆవిడకి ఒక విధంగా అపకారంకూడ చేశాయట! తన తర్వాత కొడుకులేకదా అన్న సదుద్దేశంతో, మా పెద్దమామకి పెత్తనం అప్పగిస్తే, అతగాడు మా పెద్దత్తకి ధారపోసేడట! ఆ విధంగా మా అమ్మమ్మ



భావించేది. లేకుంటే "తన సలహాలు పొందుతూ, తాను చెప్పినట్లునడుచుకుంటూ, కోడలు ఘటానికి చిల్లికానీ కూడ అందనీయకుండాచేస్తే, ఆ పొగరు, బిగువు అన్నీ చల్లారి, చచ్చిన పేనులాగ పడిఉండడూ" అంటుంది. ఆవిడ దృష్టిలో కొడుకు అసమర్థుడూ, కోడలు గయ్యాళి గడసరి.

అందుచేతనే, తన వస్తుసేకరణవిషయంలో మా పెద్దత్త సహాయం ఇంచుకంతైనా పొందకూడదని నిర్ణయించుకుంది. తన బట్టలు ఇతర సామగ్రి పెట్టుకోవడానికి తనకని వేరే ఉంటూన్న కర్రపెట్టెచాల్నని తృప్తిపడింది. ఇంక భోజనసామగ్రి తరువాతి ప్రశ్న. రెండు చిన్నగిన్నెలు సరిగా ఇద్దరు మనుష్యులకు సరిపడ్డవి అవసరం. కూరగిన్నె అవసరం లేదు. పప్పుగిన్నెతోనో, అన్నంగిన్నెతోనో కూరవండి పడేసుకోవచ్చు.

ఆలోచనలతో సతమతమవుతూన్న మా అమ్మమ్మ కొంచెం పరధ్యానంగా ఉంటూఉండేదేమో అని నాకనిపించేది. అన్ని వస్తువులు, తన ఊహకందినంతవరకూ ఏర్పాటుగా సమకూర్చుకుంది. తన వృద్ధజీవితాన్ని తీర్థయాత్రాఫలితంతో పునీతం చేయాలన్న మనోనిశ్చయం, ఆమెలో ఒక క్రొత్తఆనందాన్ని, అనిర్వచనీయ సంతృప్తిని గొల్పింపచేసింది.

ప్రయాణ సన్నాహానికి అన్ని ఏర్పాట్లు అయ్యాయి. ఇంకఉన్నతరువాయి ఒక్కటే. చిన్నవస్తువు. కాని చిక్కులన్నీ తెచ్చిపెట్టేదయింది. ఆ చిన్నవస్తువువలన, కాదగ ప్రయోజనం, మా అమ్మమ్మ దృష్టిలో అమోఘమైనది. అది లేకుంటే అసలు తిండికి వాచిపోవలసివస్తుందికూడ. నాలుకమీద పొక్కులు పొలిచిపోతాయట! అవును. అది చిన్నవస్తువే! పేరుకి. అంటే చిన్నమ్మి. డబ్బు, కాదు! కాదు! నన్ను ఎగతాళీ చేయకండి. మా అమ్మమ్మ డబ్బుగురించి చింతించనేలేదు. నాకు బాగా తెలుసును. ఆమె మనోఅభిప్రాయాలు సులువుగా గ్రహించువనేవాడిని. ఆమాత్రం తెలుసుకోలేనూ. ఆ చిన్నవస్తు వేమిటి?

నేను వంటింటిగుమ్మంలో కూచున్నాను. మా అమ్మమ్మ లోపల వంట చేస్తూంది.

"రాయుడూ" నా పేరుపెట్టి పిల్చింది మా అమ్మమ్మ.

"ఏం వమ్మమ్మా."

"అః! ఏంలేదు...పెద్దత్త ఎక్కడుంది" సందిగ్ధపూరితంగా ఇక్కడేఉందా అన్నట్లు ప్రశ్నించింది.

"లేదులే! ఎవ్వరూ లేరిక్కడ!"

"మీకు సెలవులెన్నాళ్ళురా?"

"రెణ్ణెళ్ళు"

"అమ్మకూడా వస్తానందేమిట్రా"

"లేదమ్మమ్మా! నన్నొక్కణ్ణే వెళ్ళమంది. దానికి పల్లెటూరివాసన గిట్టదుట!"

# అసిపిరం

"అఁహాఁ! పోనీలే. అదికూడా ఒకందుకు మంచిదే."

"నిజంచెప్పేదా అమ్మమ్మా! అమ్మవస్తే, నన్ని లాఆడుకోనిస్తుందా? నువ్విచ్చినడబ్బులు ఖర్చుపెట్టనిస్తుందా?" అన్నాను.

మళ్ళా మాఅమ్మమ్మ ఆలోచనలో పడిపోయింది. రెండునిముషాలు నిశ్శబ్దం.

"రాయుడూ! నువ్వు నేనూ కలిసి తీర్థాలకెళ్దాంరా"

"ఏంతీర్థాలూ? రామతీర్థాలా?" నాకూ సంతోషంగానే ఉంది.

"అబ్బే! ఒక్క రామతీర్థాలే ఏమిటి. అన్నీను. కనకమహాలక్ష్మి, మీనాక్షి, కామాక్షి ఇటు కాశీవిశ్వేశ్వరుడూ. అసలు ముఖ్యంగా తిరుపతి వెళ్ళాలి"

"ఓయబ్బోయ్! ఎంతడబ్బుండాలో తెలుసా అమ్మమ్మా!"

"నాకు తెలీదుటరా ఆమాత్రం. డబ్బుగురించి నువ్వు విచారించకు. అది నాపూచీ. కాని, నువ్వొకపనిచేసిపెట్టాలి. మనకి, అవసరంపడతాయి, అన్నసామగ్రి అంతా జతపర్చాను. కాని, వెధవది, చిన్నవస్తువొకే ఒక్కటి కుదరలేదురా'' కొంచెంసేపూరుకుంది. ఎవరేనా ఈవైపు వస్తున్నారేమోఅని ఇటూఅటూచూసి, రాలేదని దృఢపర్చుకుని మళ్ళా చెప్పింది.

"చూసేవూ, చిన్నకత్తిపీట ఏదీలేదురా. ప్రయాణాల్లో కూర తరుగుకోవడానికి, చిన్నకత్తిపీట లేకుంటే, నాలికమీద పొక్కులు పొల్చిపోతాయి" అంది.

నాకో పెద్దబరువు దింపినట్లయింది. నావలన సహాయంకావాలని మాఅమ్మమ్మ చెప్పినప్పుడే, నా గుండెలు దడదడలాడేయి. నేనేం సహాయం చేయగలనా అని. ఆఖరుకి, మాఅమ్మమ్మని వేధించుకుని తింటూన్న ఈ చిన్నకత్తిపీట చేయించడం ఏమాత్రం పని. "తనకు కావలసింది చిన్నకత్తిపీట. దానికి కత్తిమీద కొబ్బరికాయ కోరుకోవడానికి వీలుగా పళ్ళుంటే మరీబాగు. వీలుగాఉన్న కత్తిపీట ఏదీ ఇంట్లోలేదు. ఉన్నదేదో,శివధనుస్సంత పెద్దది. ఆవకాయకత్తిపీట. కాని కావలసింది చిన్నది, మడతపడ్డది, కోరుకోవడానికి వీలుగాఉన్నది అయిఉండాలి. పల్లెటూర్లలోఉన్న పెద్దచిక్కు అదే. అన్నీ చెప్పి చేయించుకుంటూరుకావలిసే. పట్నాలలోలా చేసి, వీధుల్లోకి అమ్మదీసుకురారు. ఎవరితో చెప్పి చేయించుకోవడం. పైవాళ్ళవరితోనన్నా చెబితే ఇంట్లోవాళ్ళు చచ్చేరనా వీళ్ళతోనూ వాళ్ళతోనూ చెప్పి చేయించుకుంటున్నారు అంటుంది మా పెద్దత్త. అంతటితో ఊరుకుంటుందా. దాని అవసరం ఏమిటో ఎప్పుడూ అక్కర్లేనిది అప్పుడెందుకు కావలసివచ్చిందో, ఇలా సంగతులన్నీ చర్చకువస్తాయి. పొరపాటున మాటలసందర్భంలో యాత్రలవిషయం అనేస్తే, మొదటికే మోసం వస్తుంది."

> ఒక పిచ్చివాడు - నేను చాలా తపస్సుచేసి బ్రహ్మదేవుని చే వరాలు పొందానురా, ఏమనుకున్నావో!
>
> రెండవ పిచ్చివాడు - ఒరేయి గాడిదా, ఎవడివిరానువ్వు? నేను నీకు వరాలు ఇవ్వందే!
>
> —ఇంద్రగంటి పురుషోత్తం (పెనగడప)

"పెద్దమామతో చెప్పమ్మమ్మా. ఇట్టే చేయించుకొస్తాడు" అన్నాను.

"నా మొహం. వాడితో చెప్తే కానిస్తుందటరా మీ అత్త."

ఇంతలో వీధిగుమ్మంలో పిల్లల ఏడుపులు బయల్దేరాయి. మా రామంగాడు, పార్వతి ఒకఅర్ధణా కోసానికి, నాకియ్యి అంటే నాకియ్యి అని కొట్టుకుంటున్నారు. అలా తగవులాడుకుంటూ వంటింటివరకూ వచ్చేరు.

"నాకు డబ్బులు కావాలి" అన్నాడు రామం.

"నావి డబ్బులు. నాకు నానిచ్చేడు" అంది మా పార్వతి.

ఈ ఏడుపులు విని మా పెద్దత్తగూడ, అదెక్కడనుండో ఊడిపడ్డాది.

"నా కెందుకివ్వలేదే అమ్మా! రాయుడు బావ!" అంటూ, తన చిన్న మృదువైన వేళ్లతో, మా పెద్దత్త చేతిమీద గిల్లేడు. మొదట మా పెద్దత్త నవ్వింది. బహుశా, నేను పార్వతికి డబ్బులిచ్చి, ఇప్పట్నించే, చనువు చేసుకుంటున్నానని కాబోలు. కాని వెంటనే రామంగాడి గిల్లుతో నవ్వు మాయమైంది. గిల్లినందుకు, వాణ్ణి నాలుగు తన్నింది. కూతురువైపు చూస్తూ "ముండా! నువ్వెందుకే చెప్పేవు. డబ్బులున్నాయనీ" అంటూ, దాన్నికూడా రెండుమార్లు కొట్టింది.

నాకు మా పెద్దత్త, మా అమ్మ, కొట్టడంలో ఒకటే నేమో అనిపించిది!

మా అమ్మమ్మవేపు తిరిగింది మా పెద్దత్త.

"మీరుండేనా ఈ గోలంతా!" అంది అధికారయుక్తంగా.

"నేనేం చేసేనే! నీ పిల్లలు సాధారణులా. రాలుగాయ వెధవలు." కోపంగానే అంది మా అమ్మమ్మ. కారణం? మే మిద్దరం తీవ్రంగా ప్రయాణాలగూర్చి ఆలోచిస్తూ

ఉంటే, ఈ గందరగోళం జరిగిందని.

"అవును. నా పిల్లలు రాయిగాయిలు. నేను గయ్యాళిని. మీరు మాత్రం ఏమీ తెలియనివాళ్లు. ఓ జామిపండు ఆ పెరటికి పారేస్తే ఈ కొట్లాడుకోవటం ఉండేదా." అంది మా పెద్దత్త వణికిస్తూన్నట్లు.

నామట్టుకి మా పెద్దత్తన్న మాట నిజమే అనిపించింది. ఒక్క జామిపండు పారేస్తే మా రాముంగాడే ముందూరుకుండును. నాకు స్ఫురించనిదే ఆ ఆలోచన. మా అమ్మమ్మకీ తెలియలేదు. మాకు తెలియక పోవడానికి కారణం లేక పోలేదు. అప్పుడు, మేం తీవ్రంగా తీర్థయాత్రల గూర్చి చర్చ చేస్తూన్నాం. అందులో ముఖ్యంగా కత్తిపీట సమస్య అయిందాయె!

మా పెద్దత్త, ఇద్దరు పిల్లల్ని ఈడ్చుకొని పడవలోకి వెళ్లింది. మా రాముం ఆవిడ పట్టు తప్పించుకుని వంటింటివేపే వచ్చేడు. "నువ్వే చెడ్డదానివే అమ్మా, నాయనమ్మా మంచిదే, రాయుడుబావా మంచివాడే. నువ్వే, ఇచ్చేదేమీ లేకపోయినా తింతున్నావు" అని వాళ్లమ్మతో అంటూ, "నానమ్మా, జామిపండివ్వవే" అనడిగేడు. ఈ మాటలు మా పెద్దత్తకి పౌరుషాన్ని కలిగించేయి. "చిన్ననోటికి పెద్దకూతలు" అని గట్టిగా అరుస్తూ, పిల్లణ్ణి ఈడ్చుకుని మళ్లా వెళ్లింది మా పెద్దత్త.

ఇదంతా కనురెప్పపాటులో జరిగిపోయింది. ఈ గోల వర్ణింప వలవికాదు. ఊహింపవలసిందే. పాపం! మా అమ్మమ్మ, కళ్లంటనీళ్లు పెట్టుకోవడం నేను గమనించలేకపోలేదు అబ్బ! ఏది ఎలా ఉన్నా, గాలివాన తగ్గినట్లనిపించింది

"చూసేవా రాయుడూ! ఇలాంటికుక్క బాధలలోనా, కత్తిపీటగురించి చెప్పి చేయించుకోవడం. నా పనికే భంగం కాదూ!" అంది.

మా అమ్మమ్మకి తీర్థయాత్రాభిలాష ఎక్కువవుతూన్న కొలదీ, ఎవ్వరూ లేనప్పుడు, చిన్నకత్తిపీట గురించే నాతో చెప్పేది.

"రాయుడూ" నవ్వుతూ మాట్లాడుతూంది మా అమ్మమ్మ. పిల్లలంతా పడుకున్నారు. పెరట్లో పనులు చక్కపెడుతూంది మా పెద్దత్త. మా పెద్దమామ సాలి వీధిలో జగ్గయ్య అంగడికి తమలపాకులు చెక్కలు (వక్కలు) కొండానికని వెళ్లేడు. చిట్టచీకటి. నక్షత్రాల వెలుగుకి, నేనూ మా అమ్మమ్మ అరుగుమీద కూచుని మాట్లాడుతున్నాం.

"రాయుడూ! ఎప్పుడూ చిన్న కత్తిపీటే కలలోకొస్తోందిరా. ఆనపముక్క సన్నంగా ఈనెల్లా తరుగుతున్నట్లు, అరటికాయ, దవ్వ, ముత్యాల్లా తరుగుతున్నట్లూను. ఏవేవ కలలు. నువ్వు చేయించిదూ. అటు సాలి వీధిలో కమ్మరిదుకాణం లేదూ. అక్కడే పురమాయించు. ఎలా ఉండాలో తెలుచుకదూ. చిన్నది, మడత పడేదీ, వీలుంటే బుర్ర మీద, కొబ్బరి కోరుకోవటానికి పళ్లుండేదీ."

"అలాగే నమ్మమ్మా. మంచి వాడిగా కూడ ఉంచమంటాను. కూర తరుగుతే, కూరతోపాటు, వేలుకూడా కసుక్కుమని తెగాలి."

"పోరా! నీ కన్నీ వెటకారాలే! కత్తిపీటకి వాడిలేకపోతే ఏం ప్రయోజనం. మొండివాడి ముక్కైనా తెగకుంటే." ఇంతలో మా పెద్దత్త ఇటొస్తూన్న అలికిడవడాన్ని, నా చొక్కా పుచ్చుకు గుంజింది మా అమ్మమ్మ, "అత్త! తస్మాజ్జాగ్రత్త!" అన్నట్లు.

ముందు జాగ్రత్త కోరకన్నట్లు, మెల్లిగా, నా చెవిలో అంది "ఈ సంగతి, పెద్దత్తతో గాని, బావతో గాని అనకుమీ" అని ఒక రూపాయి కూడ నా చేతులో పెట్టింది.

నా కొక పెద్దసందేహం పట్టుకుంది. ఈ రూపాయి, మా పెద్దత్తతో, చెప్పకుండా ఉండేటందుకా, లేక, చిన్న కత్తిపీట చేయించటానికని, మగుపా ?

మా అమ్మమ్మ పెద్దత్తతో చెప్పవద్దంటుంది. ఆవిడకు తెలియకుండా ప్రయాణమయ్యేదెట్లు? అథవా అది సంభవించినా, మా అమ్మకు తెలియకుండా ఎలా వెళ్తాను? దూరస్థంలో ఉన్న నా గురించి బెంగపెట్టుకోదూ. నిజానికి, నా కోసరం ఏడుస్తుందేమో కూడా, తనతో చెప్పకుండా వెళ్లిపోయేనని. ఎవరికి తెలిసినా, తెలియకపోయినా, మా అమ్మకొక్కర్తెకీ మాత్రం తెలియచేసితీరాలి. మా పెద్దమామని ఉత్తరం రాయమనాలి. ఒకటికాదు; పదికాదు. నూరురూపాయలిచ్చినాసరే, మా అమ్మకు తెలుపుడు చేయకుండా, వెళ్లను అనుకుంటూ ఆ రాత్రికి పడుకున్నాను.

ఆ మర్నాడు మరొక రూపాయి నా చేతికిచ్చింది మా అమ్మమ్మ. నా సందేహం నివారణైపోయింది. క్రితం దినాన్నిచ్చిన రూపాయి నాకే. లంచమనుకోండి! ఏమనుకోండి!! అది నా స్వంతానికి. చిన్న కత్తిపీట ఏవిధంగా ఉండాలో తూచాలు తప్పకుండా మళ్లా వర్ణించింది. ఇంట్లో ఎవరికీ తెలియకుండా చేయింపించాలని మరీ మరీ చెప్పింది.

పెద్దమామ మా అమ్మకి ఉత్తరం రాస్తున్నాడు. నేను వెనక పొంచి ఉండి చూస్తున్నాను"...ఇక్కడింకా వర్షాలు తగ్గలేదు. జామితోట బాగానే పండింది. బావకి నా నమస్కారములు. రాయుడు కులాసాగా ఉన్నాడు. అమ్మక్షేమం." ఇంకా ఏదో రాసుకుపోతున్నాడు. వెనకనుండే పిల్చేడు.

"ఏంరా! మీ అమ్మకు ఉత్తరం రాస్తున్నాను. నువ్వేమేనా చెప్పాలనుకుంటున్నావా ?"

"ఇస్! మెల్లిగా మాట్లాడు. నేనూ, అమ్మమ్మ తీర్థయాత్రలకి వెళ్తూన్నట్లు కూడా రాయి. ఎవరితోనూ చెప్పకకదూ నే చెప్పినట్లు. నా మీద ఒట్టు సుమీ, చెప్పవంటే" అన్నాను.

మా పెద్దమామ ఆశ్చర్యానికి అంతులేదు. అలా నోరు తెరుచుకునే, బుర్రఊపేడు ఎవ్వరికీ చెప్పనన్నట్లు. నేనుకూడ పూర్తిగా నమ్మేను. అప్పటి నా చిన్న మనస్సుకి అపనమ్మకం, అనుమానం అన్న మానసిక ప్రవృత్తులగురించి ఏమీ తెలియదు. అందుకే, మా పెద్దమామని పూర్తిగా నమ్మేను. అతని మన

పండిత
డి గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేటు) లిమిటెడ్
మద్రాసు-17

మెట్టూరు
మల్లులు
METTUR INDUSTRIES LTD
METTUR MULL
లాంగ్ క్లాత్
మెట్టూరు మల్లులు
శ్రేష్ఠమైన మల్లులు
తయారించువారు
మెట్టూరు ఇండస్ట్రీస్ లిమిటెడ్,
మెట్టూరు డామ్ ఆర్. యస్. సేలమ్ జిల్లా
మ్యానేజింగ్ ఏజెంట్లు
డబ్ల్యు. ఎ. బెయర్డ్‌సెల్ & కంపెని
(ప్రైవేటు) లిమిటెడ్. మద్రాసు-1

# ఆసిపీఠం


సులో ఏభావనలు మెదులుతున్నాయో నాకు తెలీదు. ఈ త్తరం పూర్తిచేసి, వెంటనే, ఒక కవరులో ఉంచి అంటించేడు. ఏమి రాసి ఉంటాడా అన్న సందేహంకూడా నాలో మొలకలెత్తలేదు. నేను నమ్మేను కదూ అతన్ని! మరి సందేహాలూ, శంకలూ ఎందుకూ. పోస్టు చెయ్యడానికని మామ బయల్దేరుతే, కత్తిపీట చేయించడానికి నేనూ వెళ్లేను.

మా అమ్మమ్మ కోరినట్లే, చిన్న కత్తిపీట చేయించేను. ఎవ్వరూ చూడకుండా తీసికెళ్లి ఇచ్చేను. ఆమె ఆనందానికి పట్టపగ్గాలు లేవు. అలా తయారుచేయించడానికి నేనెంత కష్టపడ్డానంటే, ఒక కాగితంమీద కత్తిపీట బొమ్మ రాసి, ఆ నమూనా ప్రకారం చెయ్యమని కమ్మరివాడికి చెప్పేను. మా అమ్మమ్మ కత్తిపీటని చూసే, తన తీర్థయాత్రలు జరిగిపోయాయన్నంత సంతోషం పొందింది. నా అంత తెలివైనవాడే లేడంది ఆ ఊళ్లో. పదే పదే నన్ను ముద్దుపెట్టుకుంది. యాత్రలకింకా తగువాయి, ఒక్క మంచిరోజు చూసుకోవడమే. కత్తిపీట భద్రంగా జాగ్రత్త పెట్టింది. ఇంకా నా మెదడు, నా మనస్సు, ఆనందతరంగాలలో డోలాయమానంగా విహరిస్తోంది. వంటింట్లోంచి, నడవలోకి, అక్కడనుండి వీధిలోకి వచ్చేను సంతోషంతో ఉప్పిగంతులేసుకుంటూ. రొప్పుకుంటూ రోజుకుంటూ మా అమ్మ ఎదురుగా ప్రత్యక్షం! కలా, నిజమా, అనిపించింది. చాల కోపంలో ఉన్నట్టుంది మా అమ్మ. కాని నన్ను చూడగానే, సంతోషించిందో ఏమో, నవ్వుకుంటూ నన్ను దగ్గరగా తీసుకుంది.

"ఇంకా బయలుదేరలేదుటరా యాత్రలకి?" అంటూ ప్రశ్నించింది.

"అదేం యాత్రలేంవిటి?" అంటూ మా పెద్దత్త కూడా వచ్చిందక్కడికి. అప్పుడే పొగగింటిలోనుండి వస్తోంది కాబోలు. మా అత్త, చేతిలో సంచీ తీసుకుని, నడవలోకి మా అమ్మని తీసుకువెళ్లింది.

"తినబోతూ రుచి అడగటమెందుకూ?" అంటూ, నాల్గురోజుల క్రితం, మా పెదమామ రాసిన ఉత్తరం చూపించింది చదువుకోమని. కంగారు కంగారుగా మా పెద్దత్త ఉత్తరం చదవటం మొదలుపెట్టింది. నాలో కూడ ఒకవిధమైన కలవరం బయలుదేరింది. నాకు దృఢమైన నమ్మకం కూడకల్గింది, ఆక్షణంలో భూకంపం ఫుడితే వచ్చిన సంక్షోభం, సంసారంలో కల్గబోతోందని. దీనికంతకీ కారణం మా పెద్దమామే అని. ఏంరాసేడో ఆ ఉత్తరంలో ఎవరికి తెలుసు. నాకు చూపించా




చిత్రకారిణి—సి. సుమిత్ర (బందరు)

లేదు. అధమపక్షం, ఏంరాసేడో స్పష్టంగా తెలుపనూ లేదు. "ఎవరికీ చెప్పవు కదూ?" అంటే ఎంత నమ్మకంగా బుర్ర ఊపేడు వెంకాయలాగ! ఈవిధంగా నాకూ మా అమ్మమ్మకూ కూడ, నిరుత్సాహాన్ని, ఓటమిని తెచ్చిపెట్టడానికి, కుట్రదారుడులా పని చేసేడు. నాకు, చిన్నతనాన్నించే అనండి, అర్థం చేసుకోనేశక్తి లేకపోవటాన్నే అనండి, మా పెద్దమామపై, ఉపద్రవమైన కోపం వచ్చినమాట నిజం. బహుశా మనస్సులో తిట్టుకున్నానేమో కూడా!

ఉత్తరం చదవడం పూర్తిచేసి, మా అత్తా, మా అమ్మ వంటింటివేపు దారితీసేరు. నేను కూడ వెనకపడ్డాను. వంటింటిలో ఆనందంలో ఊహిస్తూన్న మా అమ్మమ్మ, గుమ్మంలో క్రోధంతో ఘూర్ణిల్లుతూన్న మా పెద్దత్త, మధ్యను, నేను, అడకత్తెరలో పోకచెక్కలా అనిపించింది నాకు.

"అత్తా! అత్తా!"

పాపం మా అమ్మమ్మ ఏం ప్రమాదమో అనుకుని, నడవగుమ్మంలోకి రాబోయింది. ఎదురుగా మా అమ్మని చూసి, నిర్విణ్ణురాలైంది.

"అదేమిటే, ఉప్పెనలా కొట్టుకొచ్చేవు. అంతా క్షేమమేనా?"

"ఆ! ఖులాసానే" అంది మా పెద్దత్త వెటకారంగా, మా అమ్మకి బదులు. పరిస్థితులని సులభంగానే గ్రహించుకుంది మా అమ్మ.

"అయితే! అత్తా! మీరు యాత్రలకై ఎప్పుడేమిటి ప్రయాణం" ఇప్పటికే ఆశ్చర్యంలో మునిగిఉన్న మా అమ్మమ్మ, ఈ అకస్మాత్ప్రశ్నతో, ససంభ్రమంగా స్తబ్ధురాలై నిల్చుంది.

"మరి మీకు దారిఖర్చులు ప్రయాణపు చార్జీలు, వీటన్నింటికీ డబ్బేది?" మరో మొండిప్రశ్న వేసింది మా పెద్దత్తే.

"నీ కదంతా అనవసరం" పేలవంగా సమాధానమిచ్చింది మా అమ్మమ్మ.

"నీకెందుకోదినా అవన్నీ. అమ్మ తీర్థాలు సేవించడానికి వెళ్తుందంటే, నాకు సంతోషమే! ఇంత వృద్ధాప్యం వచ్చినా, ఆ ఒక్క కోర్కె తీర్చుకోలేకపోతుంటే ఎట్లా" అంది మా అమ్మ, సమర్థించుతూ.

"అయితే నాకేదవసరం. ఇంత తిండి తింటూ ఇక్కడ పడివుండడం, పశువులా, చాకిరీ చెయ్యడం. ఉండబట్టక పిల్లల్ని కనడం. అంతేకదటమ్మా వదినా! నువ్వనేదీ కూడ! ఎదిగిన కన్నెపిల్ల మెడలో ఆంజనేయబిళ్ల తప్ప మరేదీ లేదు, పోనీ, ఓ రెండు మురుగులేనా చేయించుదా మనుకుంటే, ఎప్పటి

కవ్వాలే, డబ్బులేక మానుకోవలసివచ్చింది. కాని, ఇవాళ ఈవిడకి అకస్మాత్తుగా, యాత్రలకి డబ్బు పుట్టుకొచ్చింది. అయ్యో! నాకర్మ! నాకు దరిద్రం రాసిపెడితే, మిగిలినవాళ్ళూ అల్లాగే ఉంటా రనుకోవటం నాతప్పు. వెళ్లండి వెళ్లండి యాత్రలకి!" అంటూ మా పెద్దత్త, కంటనీరు పెట్టుకుంది.

మా అమ్మ, ఏవిధంగా సమాధానం చెప్పడానికీ ఉద్యుక్తురాలు కాలేదు. బహుశా మా అత్త సమాధానం, సత్యదూరం కాదేమో అనిపించి ఉండాలి. మా అమ్మమ్మ కూడా తక్కువ తిన్నదికాదు.

"నీదగ్గిరమాత్రం డబ్బులేదూ! మొన్న రామిగాడు నీపెట్టె కల్లించినపుడు నీ పట్టు చీర మడతల్లో చూసేను కావలసినంతసొమ్ము. నువ్వు దాపరికాలు చెయ్యవచ్చా, నేను కూడదా!" అంది.

"అయ్యో ఇదికూడానా వెధవనింద. నా దగ్గర డబ్బెలా ఉంటుందీ, అంతా మీకోడుకే వాడుకుంటూ ఉంటే." అంది కాని, మా పెద్దత్తకి పక్క బెదురు పుట్టింది, తనదగ్గర డబ్బుందని, మా అమ్మకి తెలిసి పోయిందని.

# ఆసిపిరం

"అవునవును. అంతా నాకొడుక్కే. ఆ మిగిలిందినాకు. నువ్విక్కడ, ఎండుటాకులా ఉంటున్నావు."

"సరేగాని, మీదగ్గర ఎంత సొమ్ముందో చెప్పండి, పిల్లకి రెండు మురుగులు చేయింపించుతాను."

"నే చెప్పను. నేనివ్వను. నీ సొమ్ము నువ్వు ఖర్చుపెట్టుకో!... ఛీ! ఛీ! వెధవఇల్లు. నన్ను దుయ్యపట్టడానికేగాని, ఇంకెందుకూ పనికిరారు వెధవలు."

"మీరంత గట్టిగా అరిచినా, నేను బెదర నత్తా! నేను దాచుకుంటే, నా పిల్లలకి, ఖర్చు పెడతాను. ఇంత వృద్ధాప్యంలో, మీ రెవరికివ్వాలని అలా కూడబెడతారూ?"

"ఏం! నేను గొడ్డుదాన్నిటే! ఎంతకళ్ళు నెత్తికొచ్చినట్లు మాట్లాడుతున్నావు. నా కూతురు, నువ్వన్నమాట విని ఎంత అపహ్యాంచుకుంటోందో చూడు. ఎన్నేళ్లొస్తే నేమి. బుద్ధి పశుత్వం వహిస్తేను. వీళ్ళంతా నాపిల్లలుకారూ? నాకు మనుమలులేరూ? కూతుళ్ళులేరూ? నాకెవరూ లేరండానికి నీకు నోరెలా వచ్చిందా అని."

"నే నెవరికి ఖర్చుచేస్తానని కదూ నువ్వంటున్నావు." అని మళ్లా మా అమ్మమ్మే ఉపక్రమించింది. ఆమెలో అత్యుద్రేకం, కోపం, పొంగి పొరలివస్తున్నాయి. తన తీర్థయాత్రా ప్రయాణం, తనకోడలిఘుటం కొనివ్వదని దృఢపర్చుకుంది. మా పెద్దత్తకూడ, తనతప్పు తెలుసుకున్నాదో ఏమో, మరేమీ మాట్లాడలేదు.

"రాయుడూ!" వచ్చి పిల్చింది మా అమ్మమ్మ. నాకు భయంగానే ఉంది.

"వెధవా! నువ్వు చేసేవు ఈ గొడవంతా. మన ప్రయాణం చట్టుబండలయ్యింది. ఊఁ పోనీలే. ఎవరికి ఎంత ప్రాప్తమో అంతే" అంటూ కోపం పోయిందా అన్నట్లు నవ్వుకున్నాది.

ఆశ్చర్యం! క్షణంలో కోపం పోయి, సంతోషం ఆవరించింది. చిరునవ్వుతో, నన్ను చూస్తూ "నువ్వు బట్టలు కుట్టించుకోరా! రామానికి పాపం, పార్వతికీ కూడ, మంచిరకాల బట్టలు కొను. సరేన్లే, మిగిలిన ఏర్పాట్లన్నీ నేను చేస్తానులే! మీ పెద్దమామ రానీ ఇంటికి" అంటూ, మళ్లా తన వంటపనిలో నిమగ్నురాలైంది.


ఎవ్వరికీ తెలియకూడదని, ఆప్యాయంగా చేయింపించిన కత్తిపీట, దుర్భేద్యమైన స్థలంలో దాచింది మా అమ్మమ్మ. ఇంక ప్రయాణం రెండుమూడు రోజుల్లో జరుగుతుందని నాకూ మా అమ్మమ్మకీ సంతోషంవలన నిద్ర పట్టేది కాదు. మా పెద్దమామని నమ్మి చెప్తే, అతడిలా రసాభాసు చేసేడని నాకు కోపంవచ్చింది. నా తెలివితక్కువే దానికి కారణం. నేను వెళ్లడానికి, మా అమ్మ వప్పుకోదు. మా అమ్మమ్మ ఒక్కర్తీ వెళ్లదు. అంచేత తీర్థయాత్రాప్రయాణం, ఈ జన్మకింక వాయిదా వేసుకోవా లనుకుంది మా అమ్మమ్మ.

కూడపెట్టడం అన్న కళని, అతి నైపుణ్యంగా వినియోగించి, ఒత్తుల పెట్లోను, మహాలక్ష్మి సింహాసనంలోను, అతి గహస్యంగా దాచి, పోగుచేసింది నూట ఏభై రూపాయలు! ఆమె ఓర్మి, కష్టం, మానసిక శ్రమ, ఎంత అనుభవించిందో! పదిహేను రోజులుండి, నేనూ మా అమ్మ ప్రయాణమయ్యాం మా వూరికి. ఈ లోపునే, దీపావళిపండుగ రావటం, మాపిన్ని, ఆమెపిల్లలు, మా చెల్లెళ్లు, అందరూ పండుగ సరదాలు చేసుకున్నారు. మా అమ్మమ్మ పోగుచేసిన డబ్బంతా, అందరికీ కావలసినన్ని బట్టలు, చీరలు, కొనిపించింది. అవి అతిచౌక రోజులు. అందరికీ బట్టలవనూ, ఇంకా పాతికరూపాయ లుంటే నాకో ఉంగరం కొని ఇచ్చింది.

ఎన్ని చేసినా, మా పెద్దత్తకి మాత్రం, ఒక్క రవికలగుడ్డ కూడా కొన్నాదికాదు. ఆవిధంగా, ఆమె కసి తీర్చుకుంది.


**PAKCO** ప్లాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—



* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* శాస్కృ-ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు

మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజంట్లు :

Grams: LAMP' **K. S. SHIVJI & CO.,** (Estd. 1909)

Phone: 3617 పోస్టు బాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1





## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న గ్రహముల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-18) Jullundur City.




"ఈ కీకారణ్యములో ఒక్క జంతువు అయినా కనుపించదేమి?"

మరి కొన్నాళ్ళకు, వాసావారి వీధిలో, సోమయాజులుగారు తీర్థయాత్రల కెళ్తున్నా రని తెలిసి, తెలవారుఝామునే లేచి, ఆ చిన్నకత్తిపీట పుచ్చుకుని, వారింటికి బయలు దేరింది మా అమ్మమ్మ. సోమయాజులుగారి భార్య గుమ్మం కడుగుతోంది. వదినా! మీరు యాత్రల కెళ్తున్నారని మా బాబు గాడు చెప్పేడు. మీకు యాత్రల్లో, ఎందు కేనా పనికొస్తుందని ఈ చిన్నకత్తిపీట తెచ్చేను. ఉంచండి, కూర తరుక్కో వచ్చు" అంటూ ఇచ్చి, తిరిగి సమాధానం వినకుండా, ఏటి కెళ్ళింది.

మా అమ్మమ్మ, తీరని కోరికకు చిహ్నంగా, ఆ చిన్నకత్తిపీట ఆవిధంగా తీర్థయాత్రలు చేయటానికి వెళ్ళింది. ★